క్లుప్తంగా

'రాజన్న వర్ధంతికి విస్తృతంగా సేవలు'

మునగపాక(అచ్యుతాపురం): అచ్యుతాపురం మండల వ్యాప్తంగా మహానేత డాక్టర్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దేశంశెట్టి శంకరరావు ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని గ్రామాల్లో రాజన్న విగ్రహాలకు అంజలి ఘటించిన అనంతరం సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమాలకు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

అచ్యుతాపురం సీఐగా గణేష్



మునగపాక(అచ్యుతాపురం): అచ్యుతాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నమ్మి గణేష్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇంత వరకు సీఐగా పని చేసిన బుచ్చిరాజు బదిలీపై వెళ్లడంతో అతని స్థానంలో గణేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. గంజాయి రవాణాపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

ముసిలితల్లి మూల సంఘం అధ్యక్షుడిగా జగ్గప్పలనాయుడు



ముసిలితల్లి మూల సంఘ కమిటీ సభ్యులు

మునగపాక: మునగపాకలోని ముసిలితల్లి మూల సంఘం అధ్యక్షుడిగా పొలమరశెట్టి జగ్గప్పలనాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కార్యదర్శిగా పెంటకోట సంతోష్, కోశాధికారిగా ఆడారి గంగునాయుడు, సభ్యులుగా దాడి వెంకటి, ఆళ్ల నాయుడు, పెంటకోట అప్పలనాయుడు, వేగి అనంత కృష్ణ, కొయిలాడ వీరునాయుడు, ఆడారి జగన్నాథరావు ఎన్నికయ్యారు. సంఘం అభివృద్ధితో పాటు రైతులకు మెరుగైన సేవలందిస్తామన్నారు.

ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలు



పట్టణ సీఐ విజయకుమార్‌ను సత్కరిస్తున్న పార్టీ పట్టణ కార్యదర్శి గైపూర్ రాజు

అనకాపల్లి: పట్టణ సీఐ జి.వి. విజయ్‌కుమార్, ట్రాఫిక్ సీఐ వెంకటరమణ, కశింకోట సీఐ అల్లు స్వామినాయుడులను వైఎస్సార్‌సీపీ పట్టణ కార్యదర్శి గైపూర్ రాజు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నెల 7న పట్టణంలో శారదానది ఒడ్డున వినాయక నిమజ్జనంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయన విన్నవించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

సత్యసాయి మందిరంలో బాల వికాస్ తరగతులు



మాడుగుల సత్యసాయి మందిరంలో తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం

మాడుగుల రూరల్ : మాడుగుల మోదమాంబ కాలనీలో గల సత్యసాయి మందిరంలో ప్రతి ఆదివారం బాల వికాస్ తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటలు వరకు 1 నుంచి 5 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు శ్లోకాలు, వేదపారాయణం, తల్లిదండ్రులు, గురువులను గౌరవించడం, విద్యపై ప్రత్యేక శ్రద్ధ, నైతిక విలువలు గురించి విద్యార్థులకు బోధిస్తారని సత్యసాయి సేవా మందిరం ప్రతినిధి పుట్టా బలరామ్ తెలిపారు. విద్యార్థులు ఈ తరగతులను వినియోగించుకోవాలన్నారు.

అంతా జలమయం



మునగపాక తంపరమూల ప్రాంతంలో ముంపునకు గురైన వరి పొలం



ఉధృతంగా ప్రవహిస్తున్న గణపర్తి వద్ద శారదా నది

మునగపాక: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున పలు ప్రాంతాల్లో వరి పైరు ముంపునకు గురైంది. మునగపాకలోని తంపరమూల, వాడ్రాపల్లి ఆవ ప్రాంతం, ఆవఖండం తదితర చోట్ల వరి ముంపులో ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అలాగే గణపర్తి శారదానది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఆనకట్ట వద్ద వరద నీరు పొంగు



తాండవ నది లోతట్టు ప్రాంతం చాకలిపేట వాసులకు సలహాలు ఇస్తున్న అధికారులు



గణపర్తి శారదానది గట్టు వద్ద వరదనీరు

పొర్లుతోంది. మరోవైపు ఈ వర్షాలు దమ్ములు చేసుకునేందుకు దోహదపడతాయని పలువురు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

లోతట్టు ప్రాంతాల పరిశీలన

పాయకరావుపేట: భారీ వర్షాల కారణంగా మండలంలోని లోతట్టు ప్రాంతాల్లో అధికారులు పర్యటించారు. తహసీల్దార్ కె.జయప్రకాష్, నీటి పారుదల శాఖ ఏఈ శ్రీరామమూర్తి తాండవ నది పరివాహక ప్రాంతమైన మాసాహేబుపేట, పాండురంగ దేవస్థానం వెనక ఉన్న చాకలిపేటను పరి



తాండవ నది ఉధృతిని పరిశీలిస్తున్న అధికారులు

శీలించారు. తాండవ నది ఉధృతంగా ప్రవహిస్తుందని, రిజర్వాయర్ నీరు నదిలోకి విడుదల చేస్తున్న కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నది పరివాహక ప్రాంతంలోని రైతులు తమ పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని సూచించారు. ఇందిరా కాలనీలో చేరిన వరద నీటిని జేసీబీలతో కాలువను తవ్వించి బయటకు పోయేలా చర్యలు తీసుకుంటున్నట్టు తహసీల్దార్ జయప్రకాష్ తెలిపారు.

మట్టి ప్రతిమల వినియోగంతో పర్యావరణ పరిరక్షణ

మునగపాక: ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక ప్రతిమలకు పూజలు చేయాలని స్పందించే చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు శిష్టా తమ్మిరాజు కోరారు. మండలంలోని పాటిపల్లిలో ఆదివారం సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను వినియోగించాలని కోరుతూ ర్యాలీ, కరపత్రాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల పర్యావరణం కాలుష్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మా ఊళ్లో గ్రంథాలయం అధ్యక్షుడు భీశెట్టి ధనశ్రీను, అనకాపల్లి వినాయక



పాటిపల్లిలో మట్టి వినాయక విగ్రహాలపై ర్యాలీ

నిమజ్జన కమిటీ వ్యవస్థాపకుడు ఆడారి కుమారస్వామి, గ్రామస్తులు భీశెట్టి మణి, ఆడారి కనక, ఆడారి జానకి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం 300 మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.

ప్రతి ఒక్కరికీ దైవ చింతన అవసరం

మునగపాక: ప్రతి ఒక్కరికీ దైవ చింతన అవసరమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఆదివారం మునగపాకలో సంతబయలు ఆలయంలోని శ్రీకృష్ణుడిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల సందర్శనతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, అచ్యుతాపురం ఫాల్‌జీ బ్రిక్ అధినేత ఆడారి కృష్ణ, శ్రీకృష్ణ బాలల యువజన కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం కోటి మైక్ సెట్ అధినేత కర్రి కోటి సహకారంతో ఏర్పాటు



మునగపాకలో శ్రీకృష్ణుడిని దర్శించుకుంటున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్

చేసిన భారీ అన్నసమారాధనలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి ప్రసాదం స్వీకరించారు.

ఆనాటి హృదయాల ఆనంద గీతం



శ్రీపతిరాజు గెస్ట్ హౌస్‌లో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

కోటవురట్ల: పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంతో శ్రీపతిరాజు గెస్ట్ హౌస్ ప్రాంగణం పులకించింది. 26 ఏళ్ల తరువాత కలుసుకున్న అప్పటి విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1998లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. కుటుంబ సమేతంగా హాజరైన సందడి చేశారు. ఎక్కడెక్కడ స్థిరపడ్డారో అడిగి తెలుసుకున్నారు. ఆట పాటలతో కాలక్షేపం చేశారు. సెల్ఫీలతో ముచ్చటపడ్డారు. పూర్వ విద్యార్థులు బండి రాజు, నరాలశెట్టి రాధాకృష్ణ, నాగం ఏసు, నాయుడు, మూర్తి, జవ్వాది వెంకట్, తీడ ప్రసాద్, జానకి సూకరాజు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ దొరికింది..

మాడుగుల రూరల్: సుమారు ఇరవై వేల రూపాయలు విలువ కలిగిన సెల్‌ఫోనును రోడ్డు మీద దొరికిన తర్వాత సంబంధిత వ్యక్తికి తిరిగి అందజేసి తన నిజాయితీని నిరుపించుకున్నారు కె.జె.పురం గ్రామానికి చెందిన ఆడారి శివకేశవ. విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌గా పనిచేస్తున్న శివకేశవ, శంకర్ అనే వ్యక్తితో కలిసి ఆదివారం సాయంత్రం బుచ్చెయ్యపేట వద్దాది నుంచి గ్రామానికి ద్విచక్ర వాహనం మీద వస్తున్నారు. కూండ్రం వద్ద రోడ్డు మీద పడి ఉన్న రియల్‌మీ టచ్ సెల్‌ఫోన్ శివకేశవ కంటపడింది. ఆ ఫోన్ తీసుకుని చుట్టు పక్కల పరిశీలించారు. ఎవరూ ఆ దారిలో కనిపించకపోవడంతో ఫోన్ తీసుకుని కేజేపురం వచ్చారు. కూండ్రంలో విశాఖ డెయిరీ బల్క్ సెంటర్‌లో పనిచేస్తున్న యలంశెట్టి వెంకటేశ్వరావు ఫోన్ ద్వారా విషయం తెలుసుకుని నేరుగా శివకేశవతో మాట్లాడారు.



సెల్‌ఫోన్‌ను వెంకటేశ్వరరావుకు అందజేస్తున్న ఎంపీటీసీ శ్రీనివాసరావు తదితరులు

వారికి దొరికిన ఫోన్ తనదేనని, బైక్ మీద వెళ్తుండగా ఫోన్ జేబులో నుంచి పడిపోయిందని తెలిపారు. ఆదివారం సాయంత్రం ఆయన కె.జె.పురం రాగా, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు భీశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో ఫోన్‌ను సొంతదారుకు అందజేశారు. శివకేశవ నిజాయితీని స్థానికులు అభినందించారు.

ఘనంగా వాసవీ వారోత్సవాలు ప్రారంభం



ప్రభుత్వాస్పత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంచుతున్న సభ్యులు

చోడవరం రూరల్ : వాసవీ క్లబ్ వారోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. క్లబ్ వ్యవస్థాపకులు కె.సి.గుప్తా జయంతి సందర్భంగా స్థానిక వాసవీ క్లబ్, యువజన, మహిళా విభాగాల ఆధ్వర్యంలో ఏటా వారం రోజులపాటు ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం క్లబ్ ఫౌండర్ గుప్తా చిత్రపటాన్ని ఆవిష్కరించి ఘన నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలను పంచిపెట్టారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వాసవీ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు కలగర్ల శేషగిరిరావు, క్లబ్ ప్రెసిడెంట్ పూసర్ల కిరణ్, కార్యదర్శి పెన్నంరాజు, కోశాధికారి కొల్లూరు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొలిశెట్టి జన్మదిన వేడుకలు

ఎస్.రాయవరం: వైఎస్సార్‌సీపీ ఎస్.రాయవరం మండలం అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అడ్డురోడ్డులోని క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి కంబాల జోగులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఫోన్‌లో గోవిందరావుకు జోగులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కాకర దేవి, వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పలరాజు, పార్టీ జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, కొరుప్రోలు పీఏసీఎస్ డైరెక్టర్ గుర్రం నానాజీ, ఎంపీటీసీ సభ్యులు బాలం సూరిబాబు, బైపా శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షుడె నల్లపరాజు వెంకటరాజు, సర్పంచ్‌లు కర్రి సత్యనారాయణ, శానాపతి శ్రీరాములు, మల్లే లోవరాజు, తదితరులు పాల్గొన్నారు.



అడ్డురోడ్డు క్యాంపు కార్యాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు

కూరగాయల పంటల్లో తెగుళ్లు నివారించాలి



కె. సంతపాలెంలో కూరగాయల పంటను పరిశీలిస్తున్న ప్రభాకరరావు

కె.కోటపాడు: కూరగాయలు పంటలపై తెగుళ్లు ఆశించకుండా జాగ్రతలు తీసుకోవాలని జిల్లా ఉద్యానవనశాఖాధికారి జి. ప్రభాకర్‌రావు రైతులకు సూచించారు. ఆదివారం మండలంలో కె.సంతపాలెం, సూదివలస, పాతవలస, గ్రామాల్లో ఆయన ఉద్యానవన పంటలను పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. కూరగాయల పంటల్లో నిల్వ వున్న నీటిని బయటకు పంపించాలని, వ్యాధికారక శిలీంద్రాలు, చీడపీడలు నివారించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కూరగాయలు పంటలపై ఆకు మచ్చ, కాయకుళ్లు, బూజు తెగుళ్ల ఉధృతి ఎక్కువగా ఉంటుందని, దీనికి ముందు జాగ్రత్త చర్యగా ఒక లీటరు నీటికి 2.5 గ్రాములు సాఫ్ మందును కలిపి రెండుసార్లు పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న వర్షాల వల్ల ఎక్కడా ఉద్యానవన పంటలకు నష్టం జరగలేదన్నారు. కూరగాయ విత్తనాలు, పండ్ల మొక్కలు సబ్సిడీపై అందించడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కె.సంతపాలెం సర్పంచ్ చల్లా మంగ, ఎస్‌పీవో సభ్యులు ప్రభాకర్ పాల్గొన్నారు.

మాడుగుల రూరల్ : ఇటీవలి వర్షాలకు ఉద్యానవన, కూరగాయలు పంటల్లో నీరు నిల్వ ఉండకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మండల ఉద్యానవనశాఖాధికారి వి.భాను పుష్పలీలావతి సూచించారు. ఆదివారం ఆమె మాడుగుల, చోడవరం, మండలాల్లో గల ఉద్యానవన పంటలు, కూరగాయలు పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. పంట పొలాల్లో నీరు నిల్వ వుంటే పొలాల్లో గట్లు ఏర్పాటు చేసుకుని, నీటిని బయటకు పంపించాలన్నారు. నీటిలో వున్న మొక్కలుకు సిఓసి మూడు గ్రాములు మందును ఒక లీటరు నీటిలో కలిపి మొక్క మొదట్లో పిచికారీ చేయాలని సూచించారు.

పంట పొలాలకు దారేది?

- రాళ్లు తేలిన, బురదమయమైన రోడ్లే దిక్కు
- ఇబ్బందులు పడుతున్న అన్నదాతలు



కొరుప్రోలు కలింగ్ గట్టు వద్ద ప్రమాదకరంగా మారిన ఫుట్ బ్రిడ్జి



కొరుప్రోలులో పొలాలకు వెళ్లే రోడ్డు దుస్థితి

ఎస్.రాయవరం: దశాబ్దాలు గడిచినా పంట పొలాలు రోడ్లకు మోక్షం కలగడం లేదు. రాళ్లు తేలిన, బురదమయమైన రహదారులే దిక్కవుతున్నాయి. మండలంలో వరి, కొబ్బరి, జీడి మామిడి అత్యధికంగా సాగు అవుతుంది. వర్షా కాలంలో పంట పొలాలకు వెళ్లేందుకు రైతులు నరకయాతన పడాల్సి వస్తోంది. చెరువులు, కాలువల తవ్వకాల కోసం కేటాయించే ఎన్ఆర్ఈజీఎస్ నిధులను రైతులకు అవసరమైన పంట పొలాలకు వెళ్లే రోడ్లపై గ్రావెల్ వేసేందుకు అనుమతలు ఇవ్వాలని కోరుతున్నారు. ఈ సమస్య కొరుప్రోలు, గోకులపాడు, గెడ్డపాలెం, ఉప్పరాపల్లి, వెంకటాపురం, కర్రివానిపాలెం, పెదగుమ్ములూరు, పెదఉప్పలం, వమ్మవరం, లింగరాజుపాలెం, సర్వసిద్ధి, సైతారుపేట, పేట సూధిపురం, వేమగిరి గ్రామాల్లో పొలాలకు రోడ్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఏడాదికి గ్రామంలో ఒకటి, రెండు చొప్పున అయినా గావెల్ రోడ్లు ఏర్పాటు చేస్తే పంటల సాగుకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పొలాలకు రోడ్లు వేయాలి



పంట పొలాలకు వెళ్లే రోడ్ల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించాలి. గ్రామం నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పొలాలకు 2 కిలోమీటర్ల మేర బురద రోడ్డు ఉంది. ఖరీఫ్ సాగు చేసేందుకు చాలా ఇబ్బందిగా ఉంది. బురద రోడ్డుపై కనీసం గ్రావెల్ వేసి చదును చేయాలి.

– కోరా సూర్యారావు, రైతు, కొరుప్రోలు, ఎస్.రాయవరం మండలం

వర్షం పడితే రాకపోకలు బంద్



వర్షం కురిస్తే పొలాలకు వెళ్లే రోడ్లు బురదమయంగా మారుతున్నాయి. దీంతో దాదాపు రాకపోకలు బంద్ అవుతున్నాయి. ఎరువులు, విత్తనాలు తీసుకువెళ్లేందుకు నానా అవస్థలు పడుతున్నాం. సరైన మార్గం లేక వ్యవసాయ కూలీలు కూడా ఎక్కువగా డిమాండ్ చేస్తున్నారు. పంట పొలాలకు వెళ్లే రోడ్లను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.

–లోవరాజు, కౌలు రైతు, కొరుప్రోలు, ఎస్.రాయవరం మండలం

దబ్బకుంటు రహదారిలో కోతుల బెడద

మాడుగుల రూరల్ : వానరులు(కోతులు) బెడదతో ప్రజలు అందోళన చెందుతున్నారు. మండలంలో ప్రతి గ్రామములో కోతులు సంఖ్య పెరిగిపోయింది. మహిళలుపై దాడులు చేస్తున్నాయి. మండలంలో కె.జె.పురం నుంచి దబ్బకుంటు రహదారిలో పంట పొలాల్లో, కళ్లంపాకలు వద్ద ఉండే మహిళలు పంట పొలాల వద్దకు భోజనాలు తీసుకెళ్లేవారి మీద దాడులు చేస్తున్నాయి. దీంతో ఒంటరిగా పంట పొలాలకు వెళ్లడానికి సాహసించడం లేదు. ఘాట్‌రోడ్డు జంక్షన్‌లో దుకాణాల్లో వున్న సరకులను నోట కరుచుకుని పోతున్నాయని, స్థానిక వ్యాపారులు అందోళన చెందుతున్నారు. పండ్లు, కూరగాయలు, హల్వా షాపులు మీద కూడా దాడి చేసి చిందర వందర చేస్తుండడంతో వ్యాపారులు హడలెత్తుతున్నారు. ముఖ్యంగా సాగరం, సురవరం రోడ్ల మీద వానరులు తిష్ట వేసి దారి పోయిన వారిని హడలెత్తిస్తున్నాయి. తాటిపర్తి




కె.జె.పురం-దబ్బకుంటు రహదారిలో గుంపులుగా వస్తున్న వానరులు

గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల ఆవరణలో తిరుగుతూ విద్యార్థినులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. సమీపంలో వున్న సచివాలయం ఆవరణలో తిరుగుతున్నాయి. కోతుల నిర్మూలనకు అటవీ అధికారులు శ్రద్ధ వహించాలని ప్రజలు కోరుతున్నారు.

ఈ నెల కోటాలోనూ బియ్యంతో సరి!

కశింకోట: పౌర సరఫరాల శాఖ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఈ నెలా కోటా కింద కార్డుదారులకు బియ్యం మాత్రమే ఇస్తున్నారు. అధికారులు మాత్రం బియ్యంతోపాటు పంచదార, ఇతర సరుకులు అందజేయనున్నట్లు ప్రకటించారు. అయితే ఉచిత బియ్యం మాత్రమే కోటాపై అందిస్తున్నారు. దీంతో రేషన్‌కార్డులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి కోటా కార్డుపై బియ్యం మాత్రమే ఇస్తున్నారని, ఇతర సరుకులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే రాష్ట్ర పౌర సరఫరాల శాఖ అధికారులు తాజాగా జారీ చేసిన ప్రకటనలో



ప్రజా పంపిణీ వాహనంలో అందిస్తున్న బియ్యం

మాత్రం ఈ నెల కోటాతో బియ్యంతోపాటు ఏఏవై కార్డుదారులకు కిలో పంచదార రూ.13.50కు, మిగిలిన కార్డుదారులకు అర కిలో పంచదార రూ.17కు అందిస్తామని, ఇతర సరుకులు పంపిణీ చేస్తామన్నారు. పంచదారను సరైన నాణ్యత, తూకంతో అందిస్తామంటున్నారు. దీనిలో లోపం వస్తే 1967 టోల్ ఫ్రీ నెంబర్‌కు తెలియజేయాలని ప్రకటనలో పేర్కొన్నారు. అందుకు విరుద్ధంగా బియ్యం మాత్రమే ఇస్తుండటంతో రేషన్ కార్డుదారులు పెదవి విరుస్తున్నారు.

సెల్‌ఫోన్లు చూడటం వల్ల కంటి సమస్యలు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ అలేఖ్య

అనకాపల్లి: సెల్‌ఫోన్లు ఎక్కువగా చూడడం వల్ల కంటి చూపు మందగించే అవకాశాలు ఉన్నాయని విశాఖ శంకర్ ఫౌండేషన్ వైద్యురాలు అలేఖ్య తెలిపారు. జీవీఎంసీ విలీన గ్రామమైన సిరసపల్లి ఎంపీపీ స్కూల్ ఆవరణలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశుభ్రమైన ఆహారం, నిత్యం తాజా ఆకుకూరలు, కూరగాయలు తీసుకోవడంతో కంటిచూపు మందగించదన్నారు. వయస్సును బట్టి కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వంద మందికి కంటి పరీక్షలు చేయగా, వీరిలో 25 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో 84వ వార్డు ఇన్‌చార్జి మాధంశెట్టి నీలబాబు, మాజీ ఎంపీపీ శిరసపల్లి సన్యాసిరావు, శంకర్ ఫౌండేషన్ వైద్య సిబ్బంది హెచ్ అశ్వనీకుమార్, లావణ్య, సీతారామ మహిళా మండలి చైర్మన్ చూచుకొండ మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.